# - అతను -

రచన: శ్రీ శోభశ్రీ



ఎండాకాలం. వేడిగా ఉంది. ఊపిరి ఆడటం లేదు వీధినానుకొని ఉంది కృష్ణమూర్తి గది. వీధి కొద్దిగ అలజడిగా ఉంది. ఐస్ క్రీమ్ వాలా కేకేస్తున్నాడు మండుటెండలో వగరుస్తూ. రిబ్బన్లమ్మే తాత నడవలేక నడుస్తున్నాడు.

పక్కింటావిడ తాటిముంజులు బేరమాడుతోంది. గంట స్తంభం సైరన్ పన్నెండు అయిందని హెచ్చరిస్తోంది. అయినా కృష్ణమూర్తికి ఇవేం తెలియటంలేదు. ఆలోచనా ప్రవాహంలో మునిగి తేలుతున్నాడు. అయినా కృష్ణమూర్తికి జీవితంలో మిగిలింది ఒక్కటే ఆలోచించటం.

ఆలోచించటమనేది అతని అలవాట్లలో ఒకటి. అ ఆలోచనలు ఎందుకు? ఎవరి గురించి? ఆ ప్రశ్నలకు చాలా కారణాలున్నాయి చెప్పటానికి.

× × ×

కృష్ణమూర్తి ఒకానొకప్పుడు చలాకీగా ఉన్నయువకుడు. తండ్రి కష్టపడి చదివించాడు బి. ఎ. వరకూ. కృష్ణమూర్తి అలా ఆలోచిస్తూ కూర్చోటానికి నిరుద్యోగమే కారణం అని అందరూ అనుకునే వారు.

బి. ఎ. చదువుతున్న రోజులలో అతను శ్యామలను ప్రేమించాడు. అర్థం చేసుకునేందుకు ఒకనాడు ఉత్తరం రాశాడు. ఉత్తరం అందిన మర్నాడే అతనికి తెలిసింది శ్యామల అన్నయ్య ద్వారా తన ప్రేమ సఫలంకాదని. అప్పటినుండీ అతను ఉద్యోగం గురించేకాక ఆడవాళ్ళని గూర్చి కూడా ఆలోచింప సాగాడు. రాను రాను ఉద్యోగంమీద ఆలోచనలు తగ్గిపోయినా ఆడవాళ్ళ మీద మాత్రం తగ్గలేదు; ఆలోచనలు. సంఘంలో ఆడవాళ్ళకు లభిస్తున్న గౌరవం కృష్ణమూర్తికి నచ్చలేదు, అతను ఇంతకుముందు ప్రతి స్త్రీని గౌరవంగా చూస్తూ ఒకవిధమైన పవిత్రమైన ఊహాలను నింపుకునేవాడు, మనసులో. అందువలన కృష్ణమూర్తిని చాలామంది పిచ్చివాడు అన్నారు. అనిపించుకున్నందులకు అతనుచాలా కారణాలు వెదికాడు, కాని ఒకటీ సరియిన కారణం లభించలేదు. తనను గూర్చి తనను విమర్శించుకొనేవాడు, అలా విమర్శించుకున్న పిదప తాను మానసికంగా చాలా బలహీనుడనని తేలింది. కృష్ణమూర్తి జీవితంలో చాలా తప్పటడుగులు వేశాడు. వాటిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గది శ్యామలను ప్రేమించటం.

ఆ తరువాతనే కృష్ణమూర్తి చాలా మారిపోయాడు. జీవితంమీద చాలాసార్లు విరక్తి కూడా పుట్టింది అతనికి. బి. ఎ. చదివిన తరువాత కొన్నాళ్ళకు తండ్రి చనిపోవటం వలన కుటుంబ భారమంతా తనమీద పడటం వలన ఉద్యోగం రాని రోజులంతా తనతండ్రి మిగిల్చిన ఆస్తి కాస్తా అయిపోయే వరకూ అతనూ, అతనితల్లీ బతక గలిగారు.

Phone : 54 & 254 Estd. 1936 Grams : "CORONATION"

**THE CORONATION LITHO WORKS,**

**Post Box No. 2 : : SIVAKASI**

SPECIALIST IN PICTURE CALENDARS
AND
ALL MULTICOLOUR TRADE LABELS

***Your enquiries are very welcome.***

*Branch Office:*
**150-A/3, Khivraj Mansion,**
**Mount Road, Madras-2.**

*Sales Depot :*
**217, Samuel Street,**
**Vadgadi, Mandvi Post,**
**Bombay-3.**

ఆ పిమ్మట కష్టపడి ఏదో చిన్న ఉద్యోగం సంపాయించటం వలన రోజులు సాఫీగా గడిచి పోతున్నాయి, కృష్ణమూర్తికి, అతని తల్లికీ,

ఒకప్పుడు కృష్ణమూర్తికి 'ఆత్మహత్య' చేసుకుందా మనిపించింది, కాని తన తల్లికి తాను దూరం కాలేకపోయాడు. అతనికి ఉద్యోగం దొరికిన తరువాత చాలా మంది పెళ్ళి చేసుకోమని బలవంతం పెట్టారు.

కాని కృష్ణమూర్తికి వివాహం అంటే 'విరక్తి' పుట్టింది. కొన్నాళ్ళు చాలా మంది 'అలా' అడగటం మానేశారు.

కృష్ణమూర్తి 'ప్రేమ' అంటే ఒక పవిత్రమైన అభిప్రాయం కలవాడు. శ్యామల తన అన్నయ్యద్వారా చెప్పిన జవాబుతో అతను మానసికంగా బాధపడ్డాడు.

కృష్ణమూర్తి ఒకసారి ఆలోచించాడు. గతాన్ని మరచి వివాహం చేసుకుంటే ఎలా ఉంటుందో! అని కాని తీరా వివాహం చేసుకున్నాక తాను ఆశించే కనీసపు సానుభూతి, ప్రేమను కూడా పొందలేకపోతే తన జీవితం ఏం కావాలి? తన భావాలలో భావమై తన హృదయంలో హృదయమై మెసలే జీవన సహచరిణి కోసం కలలుకన్న తనకు నీచంగా 'ఊహించి హింసించే' భార్యలభిస్తే?తన జీవితం ఏం కావాలి?

మానవుడనేవాడు కాలానికి అనుగుణంగా పరిస్థితుల ప్రభావానికి తగినట్లుగా నడచుకునే టట్లయితే 'అతని' జీవితం సార్థకమవుతుంది, మానసిక బాధలకు లోనయి తమ జీవితాలను నరకం చేసుకుంటున్న 'అతను' లాటి వ్యక్తులు ఎంతమంది ఉన్నారో?